
కీసరలో ముస్లిం మహిళకు మ్యానిఫెస్టో ప్రతిని అందించి ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి మల్లారెడ్డి


కీసరలో ప్రచారంలో భాగంగా బట్టలను ఇస్త్రీచేస్తూ ప్రచారం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి


మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి కోడలు శాలిని

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- కీసరలో మంత్రిమల్లారెడ్డి ప్రచారం
- బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న మహిళా కార్యకర్తలు
- ప్రజల నుంచి అపూర్వ స్పందన
- అభివృద్ధికే ఓటేస్తామంటున్న ఓటర్లు..

మేడ్చల్, నవంబరు 16: మేడ్చల్ పట్టణంలో బీఆర్ఎస్ ప్రచారం గురువారం జోరుగా సాగింది. చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డితో పాటు కౌన్సిలర్లు, నాయకులు వివిధ వార్డుల్లో ప్రచారం చేస్తూ జై బీఆర్ఎస్, జై కేసీఆర్, జై మల్లన్న, కారుకు గుర్తుకు ఓటేయాలని నినదించారు. అలాగే ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్‌కు ఓటేస్తే కలిగే లాభాలను, కాంగ్రెస్ ఓటేస్తే కలిగిన నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు ప్రజల బతుకులు బాగు చేయడం ఒక్క కేసీఆర్‌కు సాధ్యమని, కాంగ్రెస్ ఓటేస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని,మల్లారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.


బీఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం


అలియాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కులవృత్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాలను వివరిస్తున్న ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ కుమార్‌యాదవ్


బొమ్మరాశిపేటలో ప్రచారంలో భాగంగా ఓ దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సర్పంచ్ గీతమహేందర్ తదితరులు

### శామీర్‌పేట మండలంలో..

శామీర్‌పేట: శామీర్‌పేట మండలంలోని బొమ్మరాశిపేట, శామీర్‌పేట, అలియాబాద్, మజీద్‌పూర్, లాల్‌గడిమలక్‌పేట, తూంకుంట మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సర్పంచ్‌లు గీతమహేందర్, గుర్క కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు నందుగౌడ్, శ్రీనివాస్, రవికిరణ్‌రెడ్డి, నర్సింగ్, కుమార్, రాజు, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, లింగం, బాలేశ్, రాజు, నాగేశ్, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### మేడ్చల్ మండలంలో...

మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో మంత్రి మల్లారెడ్డి కోడలు శాలిని స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి మంత్రి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు నిరంతరం కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మేడ్చల్ ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజా విజయనందారెడ్డి, సర్పంచ్ కవితా జీవన్, మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా, డబిల్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు భాస్కర్, నిషిత, గీత, భవానీ పాల్గొన్నారు.


కీసరలో ప్రచారం చేస్తున్న స్థానిక నాయకులు


కీసరలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు


బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరుతున్న 7వ డివిజన్ కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి


మేడ్చల్‌లో ప్రచారం ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, నాయకులు


మేడ్చల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ చైర్మన్ చీర్ల రమేశ్


మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కౌన్సిలర్ ఉమానాగరాజు, నేతలు


మేడ్చల్‌లో కారుకు గుర్తుకే ఓటేయాలని నినాదాలు చేస్తున్న కౌన్సిలర్ కొడె మహేశ్, నాయకులు